## వ్యవసాయాన్ని ఆగం చేసుకోం..



కాళేశ్వరం, నవంబర్ 26 : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన సీఎం కేసీఆర్ వ్యవసాయానికి సరిపడా నీరు, 24 గంటల కరెంట్ ఇస్తుండడంతో రెండు పంటలు పండుతున్నయ్. పదేండ్లలో వ్యవసాయంతో రైతులు క్రమేణా బాగుపడుతున్నరు. కాంగ్రెస్ నాయకులు వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలంటున్నరు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలని అంటున్నరు. రైతులకు 3 గంటల కరెంట్‌తో ఒక్క మడి కూడా సాగుకాదు. 10 హెచ్‌పీ మోటర్లు రైతులకు అవసరం లేదు. వీటితో ఖర్చు పెరగడమేగాక, బావుల్లో నీళ్లు మొత్తం ఖాళీ అయితయ్. కాంగ్రెస్ మాయ మాటలకు రైతులు మోసపోరు. ఇప్పుడిప్పుడే బాగుపడ్తున్న వ్యవసాయాన్ని ఆగం చేసుకోం. తిరిగి బీఆర్ఎస్‌నే గెలిపించుకుంటం.

**- కోడ్రా ఓగేశ్ గౌడ్, కాళేశ్వరం.**

## కాంగ్రెస్‌నే బంగాళాఖాతంలో కలుపుతం



కాటారం, నవంబర్ 26 : ధరణి పోర్టల్‌తో భూములు భద్రంగా ఉండడంతో రైతులం కంటినిండ నిద్ర పోతున్నం. ధరణి తీసేస్తే పైరవీకార్లు రాజ్యమేలుతరు. పట్వారీల వ్యవస్థలో పహాణీలో పట్టాదారు పేరు దొంగతనంగా మార్చేది. గతంలో రైతులు చెప్పుల రిగేలా తిరిగినా పనులు కాకపోయేది. సీఎం కేసీఆర్ ధరణి తీసుకురావడంతో దళారులు, లంచాలకు చెక్ పడింది. ధరణిని కాంగ్రెసోళ్లు బంగాళాఖాతంలో వేస్తామంటున్నరు. అసలు ధరణి కాదు. కాంగ్రెసోళ్లనే బంగాళాఖాతంలో వేయాలి. ధరణి రైతులకు సౌకర్యవంతంగా ఉన్నది. రిజిస్ట్రేషన్ చేయించుకోగానే పాస్‌బుక్ ఇంటికే వస్తున్నది. కాంగ్రెసోళ్లను నమ్మేది లేదు. ఆ పార్టీని రానిచ్చేది లేదు.

**- చెన్నూరి అశోక్, రైతు, దంతాలపల్లి, కాటారం.**



# 3 గంటల కరెంటిస్తానన్న కాంగ్రెస్‌ను బొందపెట్టాలి

- 3 తర్వాత ఆ పార్టీ వాపు దిగిపోతుంది
- రూ. 25 కోట్లతో కాశీంపల్లిని అభివృద్ధి చేశా
- బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర

కృష్ణకాలనీ, నవంబర్ 26 : రైతులకు 3 గంటల కరెంట్ ఇస్తాన్న కాంగ్రెస్ పార్టీని బొందపెట్టాలని బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. పట్టణంలోని 12, 13 వార్డుల్లోని కాశీంపల్లిలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, 13వ వార్డు కౌన్సిలర్ మంగళపెల్లి తిరుపతి, 4, 7, 23, 26 వార్డుల్లోని రాజీవ్‌నగర్, సింగరేణి టీ–2, సీ–2 క్వార్టర్స్‌లో స్థానిక కౌన్సిలర్లు మేకల రజితామల్లేశ్, పానుగంటి హారికాశ్రీనివాస్, కొక్కుల స్వరూపారాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్‌ల ఆధ్వర్యంలో ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి ఆదివారం ప్రచారం నిర్వహించారు. గండ్ర ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళ హారతులు, డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను మొదటిసారి గెలిచినప్పుడు వేశాలపల్లి, జంగేడు, పల్లూరి రామయ్యపల్లి, కాశీంపల్లి గ్రామాలను విలీనం చేసి భూపాలపల్లి మున్సిపాలిటీ చేశానని, ఆయా గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశానన్నారు. కాశీంపల్లిలో రూ. 25 కోట్లతో చెక్ డ్యాంలు, అంతర్గత సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దానన్నారు. భూపాలపల్లి పట్టణానికి తాను తెచ్చిన నిధులలో 60 నుంచి 70 శాతం విలీన గ్రామాల్లోనే ఖర్చు చేశానన్నారు. రూ. 139 కోట్లతో ఔటర్ రింగ్‌రోడ్డు తీసుకువచ్చానని, త్వరలోనే వాటి పనులు ప్రారంభిస్తానని, దీంతో కాశీంపల్లి భూముల ధరలు పెరిగాయన్నారు. కన్వేయర్ బెల్టు కింద భూములు కోల్పోయిన వారికి గెలిచిన వెంటనే నష్ట పరిహారం చెల్లించేలా కృషి చేస్తానన్నారు. కాశీంపల్లిలో కొన్ని భూములకు పట్టాలు కాలేదని తన వద్దకు వచ్చారని, వాటికి కూడా తప్పకుండా పట్టాలిప్పిస్తానన్నారు. సీఎం కేసీఆర్ రైతురాజ్య స్థాపనే లక్ష్యంగా రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, రైతుబంధు, రైతు బీమా ఇచ్చారన్నారు. ఈ నెల 30న తనను ఆశీర్వదించి గెలిపించినట్లయితే భూపాలపల్లిని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. సింగరేణి కార్మికులకు హెచ్‌ఆర్‌ఏ వచ్చేందుకు భూపాలపల్లిని మున్సిపాలిటీ చేశానని, వారి పిల్లలు 12,500 మందికి కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇచ్చామన్నారు. అలాగే కార్మికులకు 1000 క్వార్టర్స్ నిర్మించి ఇచ్చామన్నారు. జిల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఏర్పాటు చేస్తానని, అలాగే ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తానన్నారు. విజ్ఞులైన ప్రజలు మరోసారి గెలిపించాలని కోరారు.



గండ్రకు మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

### గండ్రను గెలిపిస్తే ప్రమోషన్..

**-ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య**

భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు గండ్రను గెలిపిస్తే మూడోసారి ఏర్పాటు కాబోయే బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రమోషన్ పొందుతాడని, ఇటీవల సీఎం కేసీఆర్ కూడా మాటిచ్చారని ఎమ్మెల్సీ, ఎన్నికల ఇన్‌చార్జి బస్వరాజు సారయ్య అన్నారు. వరంగల్, హైదరాబాద్ వంటి నగరాలతో పాటు భూపాలపల్లిని అభివృద్ధి చేశాడన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి పక్షాలవి గ్లోబల్ ప్రచారాలన్నారు. నిరంతరం ప్రజల మధ్యే ఉడే గండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, ఫ్లోర్ లీడర్ గండ్ర హరీశ్ రెడ్డి, టీబీజీకేఎస్ బ్రాంచి కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య, కౌన్సిలర్లు సజ్జనపు స్వామి, శిరుప అనిల్, కుమార్‌రెడ్డి, బండారి సంపూర్ణారవి, తాటి హైమావతి, మోకిడి అశోక్, మేనం రాజేందర్, గండి శ్రీనివాస్ గౌడ్, కృష్ణమూర్తి, పెసరు నాగరాజు, తాటి అశోక్, వేణుగోపాల్, బొంతల సతీష్, సేనాపతి, అశోక్ రెడ్డి, సంపత్, అశోక్, ప్రతాప్‌రెడ్డి, రామన్న, సమ్మిరెడ్డి, రఘోత్తంరెడ్డి, పొనుగోటి రమేశ్, పుట్ట రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



నియమాక పత్రం అందజేసి నినాదాలు చేస్తున్న గండ్ర జ్యోతి

### బీఆర్ఎస్ బస్వరాజ్‌పల్లి గ్రామ అధ్యక్షుడిగా రాజయ్య

గణపురం, నవంబర్ 26 : మండలంలోని బస్వరాజ్‌పల్లి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా చౌదరి రాజయ్యను పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదివారం నియమించారు. ఈ మేరకు ఆయనకు నియమాక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పోలుసాని లక్ష్మీ నరసింహారావు, మోతె కరుణాకర్ రెడ్డి, చెరుకు కుమార స్వామి, గట్టు రమేశ్, సుధాకర్, రాములు, బీష్మాచారి, పూర్ణచందర్, కుమార్, రమేశ్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిన బస్వరాజ్‌పల్లి యువకులు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న గండ్ర గౌతంరెడ్డి

గణపురం, నవంబర్ 26 : బస్వరాజ్‌పల్లి సర్పంచ్ చెరుకు కుమార స్వామి, మాజీ సర్పంచ్ గండు రమేశ్ ఆధ్వర్యంలో యువకులు కొడారి దేవేందర్, కుక్కముడి మహేశ్, బానోత్ తిరుపతి, నోముల మహేశ్, మిట్టపల్లి స్వామితో పాటు 50 మంది ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి రాష్ట్ర యూత్ నాయకుడు గండ్ర గౌతంరెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పోలుసాని లక్ష్మీ నరసింహారావు, మోతె కరుణాకర్ రెడ్డి, సుధాకర్, రాములు, బీష్మాచారి, పూర్ణచందర్, కుమార్, రమేశ్, మట్టెవాడ రమేశ్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రానికి చెందిన గౌడ కులస్తులు స్థానిక సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, ఎంపీటీసీ శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర యూత్ నాయకురాలు గండ్ర వైశాలిరెడ్డి, గండ్ర మౌనికరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లోచేరారు. కార్యక్రమంలో తిరుపతి గౌడ్, సాంబయ్య, మల్లికార్జున్ పాల్గొన్నారు.



కృష్ణకాలనీ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



రేగొండ : ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు



మొగుళ్లపల్లి : వేములపల్లిలో శ్రేణుల ప్రచారం



శాయంపేట : సింగారంలో మనోహర్‌రెడ్డి ప్రచారం

# జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

- గడపగడపకూ మ్యానిఫెస్టోను వివరిస్తూ..
- కారుగుర్తుకు ఓటేయాలని వినతి
- గండ్రను గెలిపించాలని అభ్యర్థన

కృష్ణకాలనీ, నవంబర్ 26 : బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్ ఆధ్వర్యంలో నాయకులు గడపగడపకూ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఆదివారం ప్రచారం నిర్వహించారు. భూపాలపల్లి మున్సిపాలిటీలోని 1వ వార్డు గడ్డిగానిపల్లి, సెగ్గంపల్లిలో చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, 8, 27 వార్డుల్లోని జవహర్‌నగర్, హైటెక్, జయశంకర్, రెవెన్యూకాలనీల్లో ఫ్లోర్ లీడర్ గండ్ర హరీశ్ రెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ నూనె రాజు, 2వ వార్డు ఫక్కీరుగడ్డ, 11, 14 వార్డుల్లోని వేశాలపల్లి, పెద్దకుంటపల్లి, జంగేడులో స్థానిక కౌన్సిలర్లు బానోత్ రజితాజుమ్ములాల్, ధార పూలమ్మాపోషయ్య, కో ఆప్షన్ మెంబర్ దొంగల ఐలయ్య, 3, 18, 19, 30, 20, 21, 24, 25, వార్డుల్లోని సీఆర్‌నగర్, రాజీవ్‌నగర్ కాలనీ, గాంధీనగర్, ఎల్‌బీనగర్, రెడ్డి కాలనీ, బానోత్‌వాడ, శాంతినగర్, టీ–2 క్వార్టర్స్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, కౌన్సిలర్లు ఆకుదారి మమతారాయమల్లు, పిల్లలమర్రి శారదానారాయణ, నాగుల శిరీషాదేవేందర్‌రెడ్డి, జక్కం రవి కుమార్, మాడ కమలాలక్ష్మారెడ్డి, శిరుప అనిల్, సజ్జనపు స్వామి, భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్ రెడ్డి, వార్డు ఇన్‌చార్జిలు గుమ్మడి భాగ్యలక్ష్మి, బుర్ర రాజు, రడపాక రమేశ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. 5, 6 వార్డుల్లోని యాదవకాలనీ, కృష్ణకాలనీల్లో ఇన్‌చార్జి పైడిపెల్లి రమేశ్, 6వ వార్డు కౌన్సిలర్ ఎడ్ల మౌనికాశ్రీనివాస్, 15, 28 వార్డుల్లోని కాకతీయ కాలనీ, ఇందిరానగర్, ఎండీ క్వార్టర్స్‌లో ఇన్‌చార్జిలు బండారి రవి, బీబీ చారి ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారుగుర్తుకు ఓటువేసి, గండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో కమల, ఇర్ఫాన్, వజ్రమణి, దుర్గం అశోక్, రంజిత్, సింగనవేణి చిరంజీవియాదవ్, గుమ్మడి ప్రదీప్, రాజిరెడ్డి, బాబర్ పాషా, కవ్వంపెల్లి శేఖర్, రేణుకుంట్ల రాజేందర్, శ్యామ్, మధూకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**రేగొండలో..**

రేగొండ : ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలే భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపునకు దోహద పడుతాయని పార్టీ జిల్లా నాయకుడు మోడెం ఉమేశ్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంతో పాటు రావులపల్లె, గడిపల్లె, పెద్దంపల్లె, కొడవటంచ, రేపాక, రేపాకపల్లెలో ఆదివారం ఇంటింటా ప్రచారం చేశారు. మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి గండ్రను గెలిపించాలని కోరారు. ప్రచారంలో మైస సుమలత, భిక్షపతి, సామాల పాపిరెడ్డి, గుంటోజు కిషన్, గుర్రాల రాజిరెడ్డి, ఏనుగు లింగారెడ్డి, సుమన్‌రెడ్డి, వారణాసి అ జయ్, తిరుపతి, అశోక్ రెడ్డి, రాంచందర్, లింగమూర్తి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**మొగుళ్లపల్లిలో..**

మొగుళ్లపల్లి : మండలంలోని గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నమూనా ఈవీఎంతో ఓటర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ యార సుజాత, జడ్పీటీసీ జోరుక సదయ్య, సొసైటీ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, పార్టీ మండలాధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, మోటె ధర్మారావు, బత్తిని శ్రీహరి, బెల్లంకొండ శ్యాంసుందర్‌రెడ్డి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

**శాయంపేటలో..**

శాయంపేట : తెలంగాణకు కేసీఆర్ పాలనే శ్రీరామ రక్ష అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తగట్టుసింగారంలో స్థానిక నేతలతో కలిసి భూపాలపల్లి అభ్యర్థి గండ్ర గెలుపు కోసం ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి మరోసారి గండ్రను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పెంబర్తి సంతోషమల్లేశ్, సతీష్, సాంబయ్య, చెన్న రమేశ్, ఎంబటి రాజు, తోట శ్రీను, గొల్లపల్లి సునీల్, తోట శరబంధం, పెంబర్తి వినయ్ పాల్గొన్నారు.